# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 12 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 31 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గుండెపోటుతో కార్డియాలజీ వైద్యుడు మృతి

**విధుల్లో ఉండగానే కుప్పకూలి మృత్యువాత**

చెన్నై, ఆగస్టు 30 (నమస్తే ఉదయం): విధుల్లో ఉండగానే తమిళనాడుకు చెందిన కార్డియాక్ సర్జన్ డా. గ్రాడ్లిన్ రాయ్ (39) గుండెపోటు–తో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చెన్నైలోని ప్రైవేటు– ఆసుపత్రిలో కార్డియాక్ సర్జన్‌గా పనిచేస్తున్న డా. గ్రాడ్లిన్ రాయ్ బుధవారం విధుల్లో భాగంగా ఆసుపత్రి వార్డుల్లో రౌండ్స్‌లో ఉండగా ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. అతడిని కాపాడడానికి సహోద్యోగులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని. గ్రాడ్లిన్ రాయ్ ప్రాణాలు కోల్పోయారని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు. కార్డియాలజీపై అవగాహన ఉండి అన్నిరకాల జాగ్రత్తలు తీసుకునే కార్డియాక్ సర్జన్ గుండె పోటుతో మరణించడం ఆందోళనకరమైన విషయమని సహచర డాక్టర్లు పేర్కొన్నారు.

# ఎన్నికలకు సిద్ధం



**తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం**

**రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం**

**ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు**

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్ రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ– అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ– హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు–, ఇటీ–వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినెట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి

..మిగతా 2లో



## పేదల కోసం తపించిన మహానేత సురవరం

**ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి**

**సురవరం సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

పేదల జీవితాలలో మార్పు రావాలని. . వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయి మాట్లాడారు. మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యువ ఎంపీగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు. అదే కోవలో సురవరం సుధాకర్‌రెడ్డి కూడా గుర్తింపు తెచ్చుకున్ననేత అన్నారు. సిపిఐ

..మిగతా 2లో

# ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన మోదీ

**ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని**

**టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని**

**చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ**

**రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ**

**అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం**

న్యూఢిల్లీ, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది.ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.



# యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

**కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ.. సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా**

**కేటీఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**





హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకు ముందు హరీశ్‌రావు మాట్లాడుతూ..

..మిగతా 2లో





## మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

2

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు భయమెందుకని ప్రశ్న**

# ఎన్నికలకు సిద్ధం



మొదటి పేజీ తరువాయి...

మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమిర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు. . గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే. . ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ. . తదుపరి విచారణను 2025 సెప్టెంబర్17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్. . ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమిర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు. . వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# పేదల కోసం తపించిన మహానేత సురవరం



మొదటి పేజీ తరువాయి...

కార్యాదర్శిగా, ఎంపిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదని పరోక్షంగా బిఆర్ఎస్‌పై విసుర్లు విసిరారు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారని సీఎం వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం దిగిపోయినా కమ్యూనిస్టులే కారణమని తన నమ్మకం తనదని సిఎం అన్నారు . రవీంద్ర భారతిలో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభకు హాజరయ్యారు రేవంత్. సురవరం చిత్రపటానికి నివాళి అర్పించారు. కమ్యునిస్టులంటేనే ప్రతిపక్షమని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం, ఆలోచన ఇంకా పెరగాలన్నారు రేవంత్. కమ్యునిజం అంటే లైబ్రరీలో దొరికే పుస్తకం కాదని. . కమ్యూనిస్టులంటేనే ప్రజల కోసం కొట్లాడే వాళ్లని అన్నారు. కమ్యూనిస్టులంటే ప్రజలకు ఓ భరోసా, నమ్మకం ఉందన్నారు. సురవరం ఉంటే ఓట్ చోరీపై మరింతగా పోరాడే వారరన్నారు. మహారాష్ట్రలో నాలుగు నెలల్లో కొత్తగా కోటి మంది ఓటర్లు పుట్టుకొచ్చారని ఆరోపించారు సీఎం రేవంత్. బీహార్ లో 65 లక్షల కొత్త ఓట్లు- వచ్చాయని చెప్పారు. ఓట్ల తొలగింపుతో ఈ సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. సురవరం చివరి శ్వాస వరకు సీపీఐతోనే ఉన్నారని. . 65 సంవత్సరాల పాటు- ఎర్రజెండా నీడనే ఉన్నారని కొనియాడారు రేవంత్. సురవరం సామాజిక చైతన్యం ఉన్నవారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి సూచనతోనే తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టామన్నారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ. హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతపై బీఆర్ఎస్ ఆందోళన

మొదటి పేజీ తరువాయి...

ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే. . తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు- వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించు కుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని. . రైతుల కోసం వచ్చినట్లు- పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ. . వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం - రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.



# 50 ఆయుధాలకే. . పాక్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చింది

## ఐఏఎఫ్ అధికారి

న్యూఢిల్లీ, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

పహల్గాం ఉగ్రదాడికి గట్టి బదులిస్తూ భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి సంబంధించిన సరికొత్త వివరాలను ఎయిర్ స్టాఫ్ వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీ వెల్లడించారు. ఈమేరకు ఓ జాతీయ మీడియా సదస్సులో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ తో భారత బలగాలు అత్యంత కచ్చితత్వంతో పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని లక్ష్యాలను ఛేదించాయి. దాంతో దాయాది కాళ్లబేరానికి వచ్చింది. అందుకోసం వైమానిక దళం 50 కంటే తక్కువ ఆయుధాలనే ప్రయోగించిందని ఆయన వెల్లడించారు. “యుద్ధాన్ని ప్రారంభించడం సులభమే. ముగించడం అంత సులువైన పని కాదు. దానిని దృష్టిలోపెట్టుకొని మన బలగాలను సంసిద్ధంగా ఉంచాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా మోహరింపులు చేపట్టాం” అని ఆయన వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంట నాలుగు రోజులపాటు కచ్చితమైన లక్ష్యాలతో చేసిన మిసైల్ దాడులతో మే 10న పాకిస్థాన్ సీజ్‌ఫైర్‌కు దిగొచ్చిందని పేర్కొన్నారు. ఆపరేషన్‌లో హతమైన ఉగ్రవాదులకు ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించిన దృశ్యాలతో పాటు మరికొన్ని కొత్త విజువల్స్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దుర్ఘటనకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఏప్రిల్ 29న ఉగ్ర లక్ష్యాలను షార్ట్‌లిస్ట్ చేసుకున్నామని చెప్పారు. మే 5న ఆపరేషన్ నిర్వహించాలనుకుంటున్న తేదీ, సమయం నిర్ణయమైందని చెప్పారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

## ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!

న్యూఢిల్లీ, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)



ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు. శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ‘మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి’ అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.



# మరోమారు కాళేశ్వరంపై హరీష్ పిటిషన్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు. . నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది. తప్పులు చేశారో. . లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వట్లేదంటే. . అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు. పీపీటీకి అవకాశం ఇవ్వడం లేదంటే. . వాస్తవాలను వినడానికి సిద్ధంగా లేరని అర్థం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాటలు చూస్తుంటే. . ఆయనకు వాస్తవాన్ని అంగీకరించడం ఇష్టం లేదని తెలుస్తోందని అన్నారు. ఏ విషయం గురించైనా నిజానిజాలు కోర్టులో తెలుస్తాయని హరీష్ రావు స్పష్టం చేశారు.

# కాళేశ్వరంతో చర్చకే ప్రాధాన్యం

## రెండు రోజులంటే ఎలా

## వరదలపై చర్చిద్దామంటే బురద రాజకీయం

## అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం అంటోందని, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వరదల గురించి చర్చిద్దామంటే బురద రాజకీయాలు చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు- నిర్వహించాలని బీఏసీలో కోరాం. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకుపైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరాం అని హరీశ్‌రావు తెలిపారు. వరదల మీద మాట్లాడుదామని అంటే.. వరదలు ప్రాధాన్యత కాదు బురద రాజకీయాలు మాట్లాడుకుందామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నదని హరీశ్ రావు పేర్కొన్నారు. రెండే రోజులు అసెంబ్లీ జరిపి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోవాలని చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరదలు, ఎరువుల మీద చర్చించాలని బీఏసీ సమావేశంలో మేం కోరాం. కానీ ఆ రెండింటి మీద చర్చిం చరట. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం. పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చింది. వరదలు, యూరియా కొరతపై మాట్లాడాలని బీఆర్ఎస్ ప్రతిపాదించింది. ఈ రెండు అంశాలపై మాట్లాడాలని మేం కోరాం. వీటితో పాటు- గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేక వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. అంటు- రోగాల మీద, గురుకులాల్లో కనీస సౌకర్యాలపై, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై, ఫోర్త్ సిటీ పేరు మీద జరుగుతున్న అక్రమాలు. . సీఎం కుటు-ంబ సభ్యుల పాత్రపై, ధాన్యం కుంభకోణంపై. . బాధ్యులపై, ప్రభుత్వ ఉద్యోగుల టీ-ఏ, డీఏలు, పీఆర్సీపై, గోదావరి బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, హైడ్రా కూల్చివేతలు పేదలు పడుతున్న భాదలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలపై చర్చించాలని కోరాం. వీటికి ప్రభుత్వం అంగీకరించలేదు. దురదృష్టం ఏంటంటే రెండే రోజులు అసెంబ్లీ జరుపుతామని అంటున్నారు. అంటే ఇవాళ రేపు, ప్రజా సమస్యల మీద చర్చించకుండా సభను వాయిదా వేసుకొని పారిపోతున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ధోరణి చూస్తే కాళేశ్వరం కమిషన్ రిపోర్టు పెట్టి బురద రాజకీయాలకు పాల్పడే ఆలోచనలో కనబడుతున్నారు. దాని మీద చర్చకు సిద్ధం. పీపీటీకి అవకాశం ఇవ్వండి. ఒక్క రోజు కాదు నాలుగు రోజులు మాట్లాడుకుందాం అని చెప్పాం. కానీ కష్టాల్లో ఉన్న రైతులు, వరద బాధితులపై మాట్లాడాలంటే ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. రేపు ఒక్క రోజే బీసీ బిల్లు, కాళేశ్వరం రిపోర్టుపై చర్చించి. తర్వాత అసెంబ్లీ వాయిదా వేసుకుని పోతారట. ప్రజా సమస్యలు, రైతు సమస్యలపై ప్రభుత్వానికి చీమకుట్టినట్టు- కూడా లేదు. ఎరువుల మీద చర్చించడానికి, వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం లేదు. ప్రజాపాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా? ఎజెండా నిర్ణయించకపోవడమేనా.? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. అర్థంపర్థం లేకుండా బీఏసీ సమావేశం జరిగింది. కేవలం బురద రాజకీయాలే తమకు ప్రాధాన్యత అన్న ధోరణిలో ప్రభుత్వం ఉందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# నూతన మునిసిపల్ కమీషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జనగామ పట్టణ అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలి**

**ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**



జనగామ మున్సిపల్ నూతన కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

జనగామ, ఆగష్టు 30(నమస్తే ఉదయం): జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మున్సిపాలిటీ కి నూతన కమిషనర్ గా ఇటీవల నియమితులైన దమ్మట్ల మహేశ్వర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ.. జనగామ జిల్లాలో ఉన్న ప్రధాన మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసే విధంగా ఈ ప్రజా ప్రభుత్వం లో మన అందరం భాగస్వాములు కావాలని కోరారు. అదేవిదంగా జనగామ పట్టణం లో పరిశుభ్రత, శానిటేషన్, డ్రైనేజ్, వీధి దీపాల గురించి కమిషనర్ తో క్లుప్తంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు,పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు, మాజీ కౌన్సిలర్లు బోట్ల శ్రీనివాస్, మంత్రి సుమలత శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి సంజీవి రెడ్డి, మచ్చ ప్రవీణ్, విజయ్ కుమార్,గంగుల మల్లారెడ్డి, కడారు ప్రవీణ్ కుమార్, ఎండీ ముజ్జు, మిద్దేపాక స్టాలిన్, గదేపాక్ ప్రసాద్, ఎండి కమల్, బూరెల్లి సిద్ధులు, బుష పర్వతాలు, నోముల సోమయ్య, ఉలెంగుల్ల మధు, ఉలెంగుల్ల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకాశ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత, మైనారిటీ నాయకులు ఇస్మాయిల్, నాయకులు తుపాకుల రాములు, రఘు, అండాలు, రాజు, అరవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చైన్ స్నాచింగ్ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఐ దామోదర్ రెడ్డి

## జిల్లా కేంద్రంలో చైన్ స్నాచింగ్

**మహిళ మేడలో బంగారు మంగళసూత్రం గొలుసు అపహరణ**

జనగామ, ఆగష్టు 30 (నమస్తే ఉదయం):శనివారం సాయంత్రం మూడు గంటల 45 నిమిషములకు జిల్లా కేంద్రం, జనగామ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గరలో గల గిర్నీగడ్డలో మహిళ మేడల నుండి బంగారు మంగళసూత్రం గొలుసు అపహరణ జరిగినట్లు జనగామ సీఐ దామోదర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గిర్నీగడ్డలో నివాసముంటున్న స్వామి శెట్టి రవీందర్ తండ్రి వెంకటయ్య ట65 ) కులము వైశ్య వృత్తి వ్యవసాయం జనగామ, అదే గిరినిగడ్డలో నూతన గృహము నిర్మించి దానికి పైపుతో తన భార్య సామిశెట్టి భాగ్యలక్ష్మి వయస్సు (62) ఇంటికి నీటిని కొట్టుచుండగా సాయంత్ర సమయమున గుర్తుతెలియని వ్యక్తి తన భార్య వెనుక నుండి వచ్చి మెడలో మంగళసూత్రానికి సంబంధించిన బంగారు రెండు వరుసల గొలుసు 40 గ్రాములు గలది మెడ నుండి ఆ గుర్తు తెలియని వ్యక్తి తెంపుకొని ద్విచక్ర వాహనంపై పరారీ అయినాడు అని స్వామి శెట్టి రవీందర్ జనగామ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన చైన్ స్నాచింగ్ గురించి ఫిర్యాదు ఇవ్వగాకేసు నమోదు చేసుకొన్నా జనగామ పోలీసు ఇన్స్పెక్టర్ పి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో క్లూస్ టీం హుటాహుటిన దర్యాప్తు చేపట్టి సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.



చైన్ దొంగలించి అనంతరం ద్విచక్ర వాహనం పై వెళుతున్నా దొంగలు

## గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జిల్లా గణేష్



కూకట్‌పల్లి, ఆగస్టు 30 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ పేస్ 2, పీజేఆర్ నగర్, జయసెంకర్ కాలనీ, మహంకాళి నగర్, రాజీవ్ గాంధీ నగర్ వినాయక నవరాత్రుల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్ పట్వారీ శశిధర్ తో ఫాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ విఘ్నేస్వరుణ్ణి దర్శించుకొని తదనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోపాటు అన్నదానం కార్యక్రమంలో నేను పాల్గొనడం అదృష్టంగా భవిస్తూ మన అందరిపైన ఆ వినాయకుడి చల్లని చూపు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్ రాజు, అనిత, కృష్ణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రవి, మజర్, మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ లాలన్, సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ, హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ ప్రభుత్వ హాస్పిటల్ లో రోగి సహాయకుని (అటెండర్) పైన దాడి చేస్తున్న డ్యూటీ డాక్టర్

## జనగామ ప్రభుత్వ హాస్పిటల్ దారుణం

**రోగి సహాయకుని (అటెండర్)పై డ్యూటీ డాక్టర్ విచక్షణ కోల్పోయిన దాడీ**

**డాక్టర్ను వెంటనే విధుల నుండి తొలగించాలని సిపిఎం పార్టీ డిమాండ్**

జనగామ, ఆగష్టు 30 ( నమస్తే ఉదయం): జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో దారుణం చోటు చేసుకుంది. రోగి సహాయకులు అటెండర్ పైన డ్యూటీలో ఉన్న డాక్టర్ దాడికి దిగిన సంఘటన శనివారం రాత్రి 8 గంటలకు జరిగింది. వివరాలలలోకి వెళ్ళితే జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు జిల్లా లోని లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామానికి చెందిన దుర్గి పూలమ్మ అనే దళిత మహిళా కడుపు నొప్పి, అధిక విరోచనాలు కావడం తో పేదరికంతో ఉండి ప్రవేటు ఆసుపత్రికి పోయి చికిత్స చేయించుకోలేని స్తోమతలో ఉన్నందున సిపిఎం లింగాల గణపురం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్, ఇతరులు పూలమ్మను తన కారులో తీసుకొని ఆసుపత్రికి రాగా స్ట్రెక్చర్ పై తీసుకపోయే ట్రాలీ బాయ్ కూడా అందుబాటులో లేకపోవడం తో తన వెంట వచ్చిన మిత్రులే స్ట్రెక్చర్ పై పూలమ్మను పడుకోబెట్టుకుని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకపోవడంతో. అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ స్నేహిత్ సంప్రదించి పూలమ్మ హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకోమని అడిగినందుకు గాను ఆందుకు డాక్టర్ ఆగుతలేదా లంజా.... అనుకుంటూ తీవ్రమైన పదజాలంతో దూషిస్తూ మెడికల్ ఎమర్జెన్సీ కిట్ ట్రే లో ఉన్న పాయిజన్ బాటిల్ తో సిపిఎం నాయకుడు కరుణాకర్ పై విచక్షణ మరచి దాడి చేసాడు. ఈ దాడికి పాల్పడిన డాక్టర్ వెంటనే విధుల నుంచి తొలగించాలి అలాగే అక్కడ ఆ సందర్భంలో డ్యూటీలో ఉన్న స్టాప్ అందరిపై సస్పెన్స్ వేటు వేయాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసారు.



నెల్లుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

**పదవ తరగతి లో ఉత్తమ మార్కులు పొందాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ, ఆగష్టు 30(నమస్తే ఉదయం): విద్యార్థి దశ చాల కీలకమైనదని,ఇప్పుడు ఎంత కష్ట పడితే అంత మంచి భవిష్యత్ ఉంటుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామం లోని జడ్పీ హై స్కూల్ ని కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి.. అనంతరం పదవ తరగతి, ప్రి ప్రైమరి విద్యార్థుల తో కలెక్టర్ మాట్లాడారు.ప్రి ప్రైమరీ తరగతి లోకి వెళ్లిన కలెక్టర్... బోర్డు మీద ఉన్న పదాల ను విద్యార్థులు కు భోదించి,వారితో చదివించారు. అలాగే వారి అభ్యాసన సామర్థ్యలను పరిశీలించారు.ఎ రోజూ పాఠాన్ని ఆరోజు పూర్తి గా వచ్చేంత వరకు. నేర్చుకోవాలని, విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా ఉపాధ్యాయుల భోదన ఉండాలన్నారు.అనంతరం పదవ తరగతి తరగతి లోకి కలెక్టర్ వెళ్లి, వారు ఎలా చదువుతున్నారు,వీక్ గా ఉన్న సబ్జెక్ట్ ల మీద ఎలా ఫోకస్ పెడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు.బాగా చదవాలని, ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకుంటే గాని ఫైనల్ పరీక్ష ల్లో మంచి మార్కులు వస్తాయన్నారు.అలాగే భోజనం బాగుంటుందా.. మెనూ ప్రకారం పెడుతున్నార అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ఓబుల్ కేశ్వాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్

## విద్యార్థులు విద్యలో రాణించాలి

**ఉత్తమ ఫలితాలు సాధించాలి...**

**విద్యార్థులకు విద్యాపరంగా అన్ని వసతులు కల్పించాం...**

**విద్యా శాఖ అధికారులు పాఠశాలల నిర్వహణపై దృష్టి పెట్టాలి ...**

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్**

జనగామ, ఆగష్టు 30 (నమస్తే ఉదయం): జిల్లా లోని జనగామ మండలం ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి పింకేష్ కుమార్ శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు.స్కూల్ రికార్డ్స్, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల నమోదు ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అధికారులతో పర్యవేక్షిస్తూ పాఠశాల ఆవరణ, వంటగది లను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. వృధా సామాగ్రిని తొలగించాలని ఆదేశించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల అభ్యాసన సామరథ్యాన్ని పరీక్షించారు. పిల్లల సదుపాయాలలో ఏమైన ఇబ్బంది ఉందా అని అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ రూమ్, లైబ్రరీ బుక్స్ షెల్ఫ్ మొదలైనవి పరిశీలించారు.ఆర్ఓ ప్లాంట్ సక్రమంగా పంచేస్తుందా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫారాలు, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలపై దృష్టి పెట్టాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు, ఎంపిడిఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 13న జరిగే జాతీయ లోక్ ఆదాలత్ కోసం అధికారులతో సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

## జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసులను పరిష్కరించాలి

**న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ**

జనగామ, ఆగష్టు 30 (నమస్తే ఉదయం,): జిల్లా కోర్టు హాల్లో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్ ,ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై సమన్వయ సమావేశం, శనివారం జరిగింది. ఈ సమావేశం లో ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ 13 రెండవ శనివారం నాడు జరుగు జాతీయ లోక్ అదాలత్ కు ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కారము అయ్యే విధంగా కృషి చేయాలని తెలియజేశారు .పోలీస్ శాఖ వాళ్ళని ఉద్దేశిస్తూ రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసులను పరిష్కరించాలి అని అన్నారు. ఈ సమావేశం లో వెస్ట్ జోన్ జనగామ డీసీపీ బి. రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ జనగాం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్లు (,సీఐ) స్టేషన్ హౌస్ ఆఫీసర్స్(ఎస్ఎచ్ఓ) , ఎస్ఐ(ఎస్సై) లకు అన్ని పోలీస్ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న రాజీ పడ తగ్గ క్రిమినల్ కేసెస్ ను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవాలని వారికి సూచనలు చేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ తో పాటు సీనియర్ సివిల్ జడ్జి సి విక్రమ్ , సీనియర్ సివిల్ జడ్జి ఈ సుచరిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి , డిసిపి బి రాజమహేంద్ర నాయక్ , ఆర్డిఓ కే గోపిరామ్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి సుహాసిని, ఏసిపి ఏ నర్సయ్య , ఘన్పూర్ ఎసిపి ఆర్ బీమ శర్మగారు, గవర్నమెంట్ ప్లీడర్ రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిచంద్ర ప్రసాద్ , వెస్ట్ జోన్ పరిధిలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పామాపురం గ్రామంలో ఘనంగా శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న హరిచందర్ రెడ్డి దంపతులు

కొత్తకోట, ఆగస్టు 30(నమస్తే ఉదయం) మండలంలోని పామపురం గ్రామం లో గల శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో నెలకొల్పిన శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వరుని కి స్థానిక భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ హరిచందర్ రెడ్డి దంపతులు హరిచంద్ర రెడ్డి , మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీవిఘ్నేశ్వరుడి స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# అడవి పండ్లు అద్భుత పోషక గనులు

## ఉద్యాన వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి



అడవి పండ్లు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు

బుద్వేల్ ఆగస్టు 30(నమస్తే ఉదయం): భవిష్యత్తులో పోషకాహార భద్రతకు అడవి పండ్లు ఆధారం కానున్నాయని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. ఉద్యాన కళాశాల వేదికగా విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పద్మయ్య రచించిన ఆదరణ కరువైన ఆడవి పండ్లు అనే పుస్తకావిష్కరణలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అడవిలో దొరుకుతు పోషకాహార విలువలు కలిగిన అటవీ పం డ్ల జాతులపై విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పరిశోధనలు చేపడతామన్నారు. అదేవిదంగా అవసరమైతే వాటి నుంచి నూతన రకాలను అభివృద్ధి చేసేందుకు వర్శిటీ కృషి చేస్తుందన్నారు. విలువైన అడవి పండ్ల మొక్కలను రైతులు సైతం తమ క్షేత్రాలలో సాగు చేసేందుకు అవకాశాలను పరిశీలించాలని కోరారు. నేషనల్ బయోడైవర్శిటీ అధారిటీ, అటవీశాఖ, ప్రభుత్వ సహకారంతో లోతైన పరిశోదనలు. వినియోగదారులకు వీటి పోషక దిలువలను పరిచయం చేసే కార్యక్రమం చేపడతామని అన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఐదు ఎకరాలలో రచయిత ప్రస్తావించిన అటవీపండ్ల వనాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ ప్రియాంక వర్గీస్, నేషనల్ బయోడైవర్శిటీ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ అచలేందర్ రెడ్డి, నాబార్డ్ విశ్రాంత సీజీఎం డాక్టర్ బి. మోహనయ్య, ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కే మాధుర్ , మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్. డాక్టర్ జే చీనా, డాక్టర్ పి.ప్రశాంత్, డాక్టర్ పిడిగెం సైదయ్య, డాక్టర్ అనిత, డాక్టర్ నిఖిల్, జి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వినాయక మండపాలను సందర్శించిన దొడ్ల వెంకటేష్ గౌడ్




కూకట్‌పల్లి, ఆగస్టు 30 (నమస్తే ఉదయం) వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, ధరణి నగర్, పి.జె.ఆర్ నగర్ కాలనీ లలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం రాత్రి సందర్శించి గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు సంతర్పణ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, శ్రీదేవి, శ్రీలత, ఎత్తరి శ్రీను, రాజు గౌడ్, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్‌పల్లి, ఆగస్టు 30 (నమస్తే ఉదయం) గణాలకు అధిపతి అయిన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, మాయ బాలనర్సయ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్ యాదవ్, వంగూరి శరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, మల్ల రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రవణ్ గుప్త, గుమ్మాల దామోదర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రమేష్, సి వీ రమణా రెడ్డి, కూర జగదీశ్వర్, సాయి నాథ్ రెడ్డి, మహేష్, బట్టు నర్సింహా రెడ్డి, వీరచారీ, సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహా, లక్ష్మణ్, చెన్న కేశవరెడ్డి, శ్రీను మేస్త్రి, ప్రభాకర్, శ్రీకాంత్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 30 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో శనివారం ఆహ్వానం మేరకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ అడ్వైసర్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ, ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఘనంగా మైఖేల్, ప్రణీత కుమార్తె అరైనా పుట్టిన రోజు వేడుకలు

బుద్వేల్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం): బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీలో నివాసముంటున్న మైఖేల్, ప్రణీత ల రెండవ కుమార్తె అరైనా పుట్టినరోజు వేడుకలు శనివారం సాయంత్రం వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల కుటుంబ సభ్యులు ఈ వేడుకలలో పాల్గొన్నారు. అరైనా చేత కేక్ కట్ చేయించారు. అందరు కలిసి ఆడి పాడారు. అనంతరం అందరు కలిసి భోజనాలు చేశారు. పుట్టిన రోజు వేడుకలలో ప్రణీత, మైఖేల్ ప్రధమ కుమార్తె అనయ, బంధువులు అమిత్, హారికలతో పాటు కాలనికి చెందిన కరుణాకర్ రెడ్డి, మణి, భీమయ్య ల కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.



పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న స్నేహితులు

# ఉక్రెయిన్‌లో దారుణం. . పార్లమెంట్ మాజీ స్పీకర్ కాల్చివేత

## సంఘటనా స్థలంలోనే కుప్పకూలిన 54 ఏళ్ల పరుబియ్

## దీనిని 'భయంకరమైన హత్య'గా ఖండించిన అధ్యక్షుడు జెలెన్‌స్కీ

## ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశం

ఉక్రెయిన్, ఆగస్ట్ 30 (నమస్తే ఉదయం) ఉక్రెయిన్‌లో తీవ్ర కలకలం చోటుచేసుకుంది. దేశ పార్లమెంట్ మాజీ స్పీకర్, సీనియర్ రాజకీయ నాయకుడు ఆండ్రీ పరుబియ్ (54) దారుణ హత్యకు గురయ్యారు. పశ్చిమ ఉక్రెయిన్‌లోని లీవ్ నగరంలో శనివారం గుర్తుతెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన పరుబియ్ అక్కడికక్కడే మరణించినట్లు స్థానిక అధికారులు ధృవీకరించారు. ఈ సంఘటనతో దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. పరుబియ్ హత్యపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా స్పందించారు. దీనిని ఒక 'భయంకరమైన హత్య'గా అభివర్ణించారు. ఈ దారుణ ఘటనపై పూర్తిస్థాయిలో, వేగవంతంగా విచారణ జరపాలని ఆయన అధికారులను ఆదేశించారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లీవ్ నగరంలో పరుబియ్‌ను లక్ష్యంగా చేసుకుని దుండగులు కాల్పులు జరిపారు. బుల్లెట్ గాయాల కారణంగా ఆయన సంఘటనా స్థలంలోనే మరణించారని వెల్లడించారు. 2010వ దశకంలో పార్లమెంట్ స్పీకర్‌గా పనిచేసిన ఆండ్రీ పరుబియ్, దేశంలో సుపరిచితులైన రాజకీయ నేతలలో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయన హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# మాగంటి గోపీనాథ్ ప్రజల మనిషి

## ఆయన కుటుంబానికి అండగా ఉంటాం

## సంతాప చర్చలో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్ట్ 30 (నమస్తే ఉదయం) జీవించినంత కాలం మాగంటి గోపీనాథ్ మాస్ లీడర్, డైనమిక్ లీడర్‌గా పని చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. శాసనసభలో మాగంటి గోపీనాథ్ సంతాప తీర్మానం సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ సభలో సోదరుడు, సహచరుడు, హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపీనాథ్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాల్సి వస్తదని కలలో కూడా అనుకోలేదు. జీవించి ఉన్నంతకాలం ఆయన అనారోగ్యం గురించి చెప్పుకోలేదు. గుమ్మనంగా ఉంటూ తన వ్యక్తిగతమైన ఆరోగ్య విషయాలను చాలా రహస్యంగా ఉంచారు. కానీ పబ్లిక్ పరంగా చాలా యాక్టివ్‌గా ఉండేవారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ అంటేనే సంపన్నులు నివసించే ప్రాంతం అని పేరు. కానీ అక్కడ ఉండేది మొత్తం పేద ప్రజలు. బస్తీలతో కూడిన ఏరియా. అలాంటి ఏరియాను మాగంటి గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని కేటీఆర్ కొనియాడారు. హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో గోపీనాథ్ జన్మించారు. ఇక్కడే చదవుకుని ఉస్మానియాలో డిగ్రీ చేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమానికిగా టీడీపీలో అడుగుపెట్టారు. బషీర్‌బాగ్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నివాసం ఉండేది మేం. ప్రస్తుతం ఉన్న అమర జ్యోతి ముందు ఓ కటౌట్ కనబడేది. . నిలువెత్తు కృష్ణుడు, రాముడు రూపంలో ఎన్టీఆర్ కటౌట్ ఉండేది. గోపీనాథ్ అని కేటీఆర్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలంగా రాజకీయాల్లో ఉన్నారు గోపీనాథ్. ఒక పార్టీని, నాయకుడిని నమ్ముకుంటే. . ఎన్టీఆర్ నాయకత్వంలో. . కేసీఆర్ నాయకత్వంలో కష్టమొచ్చినా నష్టమొచ్చినా పని చేశారు. ఎమ్మెల్యేగా సేవలందించారు. హ్యాట్రిక్ కొట్టడం ఎమ్మెల్యేలకు అంత సులువు కాదు. అది గోపీనాథ్‌కు సాధ్యమైంది. మాదాపూర్ ఏరియాలో చాలా చిన్న ఇంట్లో గోపీనాథ్ నివాసం ఉన్నారు. గోపీనాథ్ ఎప్పుడూ కూడా గుమ్మనంగా ఉండేవారు. ముగ్గురు పిల్లలు 21 ఏండ్ల లోపే. ఎవరూ సెటిల్ కాలేదు పెళ్లిల్లు కాలేదు. ఆయన ఇల్లు చూసి బాధపడ్డాం. బతుకమ్మ చీరలను ప్రారంభించే కంటే ముందు. . తన నియోజకవర్గంలో బతుకమ్మ పండుగకు చీర పెట్టే సంస్కృతి తీసుకొచ్చారు గోపీనాథ్. నియోజకవర్గంలో గోపన్న అని పిలుచుకుంటారు. ప్రజలతో నిత్యం మమేకమయ్యేవారు గోపీనాథ్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఎస్పీఆర్ హిల్స్‌లో ఓ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే. . దాన్ని అడ్డుకుని పిల్లలకు గ్రౌండ్‌గా తీర్చిదిద్దారు. బతుకమ్మ వేడుకలు, రంజాన్, క్రిస్మస్ వేడుకలను ఆ గ్రౌండ్‌లో నిర్వహించారు. బతికినంత కాలం మాస్ లీడర్‌గా డైనమిక్‌గా ఉన్నారు. స్పందించే గుణం ఎక్కువ గోపీనాథ్‌కు. కేసీఆర్‌కు నమ్మిన విధేయుడిగా పని చేశారు.

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 30(నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకుస్వీకరిస్తామని జి అదల్లానపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ..2025 జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితాలో అభ్యంతరాలు వున్నా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని తాండాలలో పోలింగ్ బూత్ లు దాదాపు 5 కిలో మీటర్ల పరిధిలో వున్నాయని, కొత్తూరు తదితర ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి దగ్గరనే పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్రెడ్డి, బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రామేశ్వరరావు, ఎంఐఎం నాయకులు తౌసిఫ్ మొహమ్మద్, ఇతర నాయకులు బి.సుధాకర్రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, నిట్టు జగదీశ్ పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న అధికారులు

## ఉద్యోగ విరమణ సన్మానం

బుద్వేల్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ఆడిట్) గా విధులు నిర్వహిస్తున్న ఎం.సుజాత, అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ఫైనాన్స్) గా విధులు నిర్వహిస్తున్న హెచ్ రాజశ్రీ లు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. వారిని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్, జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజీ లు సన్మానించి మెమోంటో లు అందజేశారు. వారు చేసిన సేవలను కొనియాడారు.




విద్యార్థులకు సర్టిఫికెట్ లను అందచేస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రీడా దినోత్సవం

బుద్వేల్, ఆగస్టు 30(నమస్తే ఉదయం) :ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. విద్యార్థి జీవితంలో చదువు తో పాటు క్రీడలు చాలా అవసరం అన్నారు. శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ చాలా అవసరం ఆన్నారు. విద్యార్థి జీవితంలో క్రీడలు కలిగించే ఉపయోగాలను వివరించారు. విజేతలకు డీసీపీ చింతమనేని శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్ధన్, ఓఎస్ఏ రాంరెడ్డి, క్రీడల ఇంచార్జీ సైదా నాయక్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.




ఉద్యోగ విరమణ వేడుకలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ బి కృష్ణా రెడ్డి

## ఉద్యోగుల సేవలు మరువలేనివి: డీఎం క్రిష్ణారెడ్డి

బుద్వేల్, ఆగస్టు 30(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపోలో పనిచేస్తు శనివారం ఉద్యోగ విరమణ పొందిన శివరామక్రిష్ణ, రాజేంద్రకుమార్, శ్రీరాజీ ల సేవలు మరువలేనివని రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ క్రిష్ణారెడ్డి అన్నారు. డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాణ కార్యక్రములో ఉద్యోగ విరమణ చేసిన వారిని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ నాయకులు పీపీ రెడ్డి, జీఎం రెడ్డి, ముత్యంరెడ్డి, వెంకట్ రెడ్డి , అంజయ్య, హనుమంతరెడ్డి, అశోక్ లు సన్మానించారు.



పత్తి కుంట లో వినాయక నిమజ్జనం చేస్తున్న మార్కండేయ నగర్ కు చెందిన వర్కాల చందు, రాధిక ల కుటుంబ సభ్యులు



హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో గణనాధుని దర్శించుకున్న ఎం బాల సుబ్రమణ్యం, యు. శ్రీకాంత్ ల కుటుంబ సభ్యులు

## వాడవాడల వినాయక నవ రాత్రి ఉత్సవాలు

బుద్వేల్, ఆగస్టు 30 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో వాడ వాడల వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. భజనలు, అన్నదానాలు, పూజలతో వినాయక మండపాలు కళకళలాడుతున్నాయి. రాజకీయ పార్టీల నాయకులు, ప్రణవ భక్త సమాజం సభ్యులు, యువకులు పూజలలో పాల్గొంటున్నారు.





బుద్వేల్లో వినాయకుణ్ణి దర్శించుకున్న భక్తులు






పత్తి కుంట వద్ద రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్, తదితరులు



అత్తాపూర్ లో విఘ్నేశ్వరుని దర్శించుకున్న ప్రణవ భక్త సమాజం సభ్యులు



మైలార్ దేవుపల్లి డివిజన్ లో జరిగిన వినాయక పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733